# కౌశిక్‌రెడ్డిని గెలిపించుకుందాం



హుజూరాబాద్‌టౌన్: 1వ వార్డులోని కొత్తపల్లిలో ప్రచారం చేస్తున్న బీఆర్‌ఎస్ అభ్యర్థి పాడి కౌశిక్‌రెడ్డి చిన్నమ్మ కే భారతి, కౌన్సిలర్ వనితాకుమార్, నాయకులు

- నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేసుకుందాం
- ఇంటింటా ప్రచారంలో బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు

హుజూరాబాద్‌టౌన్, నవంబర్ 23: బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, మండలివిప్ పాడి కౌశిక్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకుందామని బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు ఇంటింటా ప్రచారం చేశారు. ఆయన గెలుపును సీఎం కేసీఆర్‌కు కానుకగా అందించి, నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేసుకుందామని కోరారు. గురువారం పట్టణంలోని 1వ వార్డులోని కొత్తపల్లి గ్రామంలో కౌశిక్‌రెడ్డి చిన్నమ్మ కే భారతి బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలతో కలిసి ప్రచారం నిర్వహించారు. అలాగే 7వ వార్డులో మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ కొలిపాక నిర్మల, పార్టీ పట్టణ అధ్యక్షుడు కొలిపాక శ్రీనివాస్, బీఆర్‌ఎస్‌వై నియోజకవర్గ కార్యదర్శి కొలిపాక అజయ్ ఇంటింటా తిరిగి కారుగుర్తుకు ఓటేయాలని ప్రజలను అభ్యర్థించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, అన్ని వర్గాల వారికి సముచిత న్యాయం చేస్తున్న సీఎం కేసీఆర్ వెంటే ఉండాలని ఓటర్లను కోరారు. మళ్లీ రాష్ట్రంలో కేసీఆర్ ప్రభుత్వం అధికారంలోకి రాబోతుందని, అధికార పార్టీ అభ్యర్థి పాడి కౌశిక్‌రెడ్డిని గెలిపించుకోవడం వల్ల నియోజకవర్గం అన్ని విధాలుగా మరింతగా అభివృద్ధి చెందుతుందన్నారు. ఎమ్మెల్యేగా, మంత్రిగా ఉన్నప్పుడే ఈటల నియోజకవర్గంలో ఏమీ చేయనప్పుడు ప్రతిపక్ష నాయకుడిగా ఏమి అభివృద్ధి చేస్తాడో ఓటర్లు ఆలోచించాలన్నారు. అన్ని కులాల వారికి రాజకీయంగా అవకాశం కల్పించి, ఎన్నో విధాలుగా తెలంగాణను తీర్చిదిద్దుతున్న ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావుకు ప్రజలు అండగా ఉండాలన్నారు. ప్రజలు ఆర్థికంగా ఎదిగేందుకు సీఎం కేసీఆర్ అందిస్తున్న ప్రోత్సాహాన్ని వారు గుర్తు చేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్ బాషవేన వనితాకుమార్, బీఆర్‌ఎస్ నాయకులు ఆకుల సతీశ్, దామెర ప్రణయ్, ఆకుల లలిత, ఏనుగుల అశోక్, ఆకుల మొగిలయ్య, వజ్జల్ల రాజ్‌కుమార్, పడాల సాంబయ్య, ఎడ్ల రమేశ్, ఆకుల రవీందర్, ఏనుగుల మల్లమ్మ, ఏనుగుల లక్ష్మి, ఆకుల రాణి, భూపతి వీరన్న, ఏనుగుల ఐలయ్య, శ్రీనివాస్,7వ వార్డులో కొలిపాక నవీన్, కిరణ్, మహేశ్, కన్నయ్య, మణిదీప్, రంజిత్, కృష్ణ, శంకర్, సారయ్య, చంద్రయ్య పాల్గొన్నారు.

**జమ్మికుంటలో..**

జమ్మికుంట, నవంబర్23: బీఆర్‌ఎస్ హుజూరాబాద్ ఎమ్మెల్యే అభ్యర్థి, మండలి విప్ పాడి కౌశిక్‌రెడ్డిని గెలిపించాలని కోరుతూ మండలంలోని అన్ని గ్రామాలు, మున్సిపల్ పరిధిలోని 30 వార్డుల్లో గడపగడపకూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కరపత్రాలు, బీఆర్‌ఎస్ మ్యానిఫెస్టోను పంపిణీ చేశారు. బీఆర్‌ఎస్ సర్కారు ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలు, చేసిన అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తూ ముందుకు సాగారు. కాంగ్రెస్, బీజేపీలకు ఓటేస్తే కలిగే ఇబ్బందులను తెలిపారు. ప్రజల మధ్యనే తిరుగుతూ సమస్యలను పరిష్కరిస్తున్న పాడి కౌశిక్‌రెడ్డికే మద్దతు పలుకాలని విజ్ఞప్తి చేశారు. ఆయా ప్రచార కార్యక్రమాల్లో మున్సిపల్ చైర్మన్ రాజేశ్వర్‌రావు, వైస్ చైర్‌పర్సన్ దేశిని స్వప్న-కోటి, కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

**వీణవంకలో..**


వీణవంక, నవంబర్ 23: మండలంలోని మల్లారెడ్డిపల్లి గ్రామంలో గురువారం హుజూరాబాద్ బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పాడి కౌశిక్‌రెడ్డికి మద్దతుగా ఎంపీపీ ముసిపట్ల రేణుక-తిరుపతిరెడ్డి స్థానిక నాయకులతో కలిసి ఇంటింటా ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. హుజూరాబాద్ గడ్డపై గులాబీ జెండా ఎగురవేయడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ భిక్షపతి, సీనియర్ నాయకులు సంది సమ్మిరెడ్డి, వెంకటేశ్, ముద్దసాని సమ్మయ్య, సమ్మయ్యగౌడ్ తదితరులు పాల్గొన్నారు.



వీణవంక: మల్లారెడ్డిపల్లిలో బీఆర్‌ఎస్ సంక్షేమ పథకాలు వివరిస్తూ ఓటు అభ్యర్థిస్తున్న ఎంపీపీ ముసిపట్ల రేణుక-తిరుపతిరెడ్డి , నాయకులు



హుజూరాబాద్‌టౌన్: 7వ వార్డులో నమూన ఈవీఎం చూపుతూ ప్రచారం చేస్తున్న నేతలు



జమ్మికుంట: 18వ వార్డులో ప్రచారం చేస్తున్న కౌన్సిలర్ బొద్దుల అరుణ-రవీందర్

# ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలి



ప్రభుత్వ జూనియర్ కళాశాలలోని ఈవీఎం కమిషనింగ్, మాక్ పోలింగ్‌ను పరిశీలిస్తున్న కలెక్టర్

- జిల్లా ఎన్నికల అధికారి పమేలా సత్పతి
- బోర్నపల్లిలో హోమ్ ఓటింగ్ పరిశీలన

హుజూరాబాద్‌టౌన్, నవంబర్ 23: ఈ నెల 30న జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో ఓటు హక్కు ఉన్న ప్రతి ఒక్కరూ ఓటును సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి పమేలా సత్పతి కోరారు. గురువారం హుజూరాబాద్ మున్సిపల్ పరిధిలోని బోర్నపల్లి గ్రామంలో 83 సంవత్సరాల వర్దినేని చిలుకమ్మ ఇంటి వద్ద హోం ఓటింగ్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ వారి ఓటుహక్కును సద్వినియోగం చేసుకోవాలని ఎన్నికల సంఘం వివిధ కార్యక్రమాలకు రూపకల్పన చేసిందన్నారు. అందులో భాగంగా 80 సంవత్సరాలు పైబడిన వృద్ధులు, 40 శాతం కన్నా ఎక్కువ వైకల్యం ఉన్న దివ్యాంగులు ఇంటి వద్దే ఓటు వేసే సౌలభ్యాన్ని కల్పించిందని పేర్కొన్నారు. పోలింగ్ రోజు ఇతర దివ్యాంగులు, వృద్ధుల కోసం వీల్ చైర్లు, ప్రత్యేక సదుపాయాలను కల్పించినట్లు తెలిపారు. ఎన్నికల సంఘం చేస్తున్న ఏర్పాట్లను గమనించి, ఓటుహక్కు కలిగిన ప్రతిఒక్కరూ ఓటు వేయాలని పిలుపునిచ్చారు. అనంతరం హుజూరాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మాక్ పోలింగ్ కార్యక్రమానిన జిల్లా ఎన్నికల అధికారి పరిశీలించారు. పోలింగ్ రోజు విద్యుత్ అంతరాయం లేకుండా చూసుకోవాలని, పోలింగ్ కేంద్రాల వద్ద ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు అన్ని సౌకర్యాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో హుజూరాబాద్ ఆర్డీవో ఎస్ రాజు, హుజూరాబాద్ మున్సిపల్ కమిషనర్ ఎస్ సమ్మయ్య, కళాశాల ప్రిన్సిపాల్ ఏ నిర్మల, శంకరపట్నం తహసీల్దార్ అనుపమరావు, ఎంఈవో కేవీ నర్సింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జోరుగా గులాబీ శ్రేణుల ప్రచారం


కమలాపూర్, నవంబర్ 23: మండలంలోని ఉప్పల్, కమలాపూర్, కన్నూరు, భీంపల్లి, గుండేడు, గోపాల్‌పూర్, మర్రిపెల్లి, మర్రిపెల్లిగూడెం, శనిగరం, నేరెళ్ల, మాధన్నపేట, అంబాల, గూడూరు, కానిపర్తి, శంభునిపల్లి, శ్రీరాంలపల్లి, దేశరాజ్‌పల్లి, వంగపల్లి, పంగిడిపల్లి తదితర గ్రామాల్లో గులాబీ శ్రేణులు గురువారం ఇంటింటా ప్రచారాన్ని హోరెత్తించారు. ఇంటింటికీ తిరిగి సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. అభివృద్ధి, సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికీ అందిస్తుండటంతో బీఆర్‌ఎస్ పార్టీ హుజూరాబాద్ ఎమ్మెల్యే అభ్యర్థి పాడి కౌశిక్‌రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.



గుండేడులో ఇంటింటా ప్రచారం చేస్తున్న గులాబీ శ్రేణులు

## బీఆర్‌ఎస్‌లోకి ఈటల ముఖ్య అనుచరుడు

- గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్సీ కౌశిక్‌రెడ్డి



గోస్కుల చందుముదిరాజ్‌కు గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డి, పక్కన బండ శ్రీనివాస్ తదితరులు

హుజూరాబాద్‌టౌన్, నవంబర్ 23: బీజేపీ సీనియర్ నాయకుడు, హుజూరాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ ముఖ్య అనుచరుడు పట్టణానికి చెందిన గోస్కుల చందుముదిరాజ్ గురువారం బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా చందుముదిరాజ్‌తోపాటు అతడి వెంట బీఆర్‌ఎస్‌లోకి వచ్చిన అనుచరులకు కౌశిక్‌రెడ్డి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా చందుముదిరాజ్ మాట్లాడుతూ, ఈటలను నమ్ముకుని వెళ్తే తమను ఆయన అభివృద్ధికి వాడుకొని వదిలేశాడన్నారు. తాను మొదటినుంచి బీఆర్‌ఎస్ కార్యకర్తనని తెలిపారు. ఇంకా తనలాగే చాలామంది నాయకులు బీజేపీని వీడేందుకు సిద్ధంగా ఉన్నారని చందుముదిరాజ్ పేర్కొన్నారు. బీఆర్‌ఎస్ పార్టీ మ్యానిఫెస్టోలోని అంశాలు చూసి, సీఎం కేసీఆర్ చేపడుతున్న అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులమై పార్టీలో చేరామన్నారు. కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్, బీఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు సంఘం ఐలయ్య, రాష్ట్ర నాయకుడు వర్ధినేని రవీందర్ రావు, సీనియర్ నాయకులు మొలుగూరి ప్రభాకర్, తొగరు భిక్షపతి తదితరులున్నారు.

## ఇంటి వద్దే ఓటు హక్కు వినియోగించుకున్న వృద్ధులు

కమలాపూర్, నవంబర్ 23: మండలంలోని భీంపల్లి, మర్రిపెల్లిగూడెం, మర్రిపెల్లి, జూజునూర్‌పల్లి, పంగిడిపల్లిలో పోస్టల్ బ్యాలెట్ ఓటుహక్కును వృద్ధులు, దివ్యాంగులు వినియోగించుకున్నట్లు గురువారం పోలింగ్ అధికారి మహేందర్‌రెడ్డి తెలిపారు. ఇంటి వద్దనే ఓటు వేసేందుకు మండలంలో 37 మంది ధరఖాస్తు చేసుకోగా, ఒకరు మృతిచెందగా 36మంది ఉన్నట్లు తెలిపారు. ఆర్ఐ శ్రీనివాస్ తోపాటు పోలింగ్ సిబ్బంది పాల్గొన్నారు.